గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

● గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి ● మల్దకల్‌లో క్రీడా ప్రాంగణం ప్రారంభం

మల్దకల్‌లో నూతన క్రీడాప్రాంగణాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బీకేఎంఆర్

మల్దకల్, జనవరి 11 : క్రీడాకారులు గెలుపోటములు సమానంగా స్వీకరించాలని అప్పుడే తాము ఆడుతున్న ఆటలకు సార్థకత లభిస్తుందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రం లో నూతనంగా నిర్మించిన క్రీడా ప్రాంగణాన్ని ఎంపీపీ రాజారెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్దకల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను కూడా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కేసీఆర్ సర్కార్ హయాంలో క్రీడలకు పెద్ద పీట వేశారని, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధి కోసం క్రీడా ప్రాంగణాలు నిర్మించడంతోపాటు క్రీడా సామగ్రిని అందించి ప్రోత్సహించారన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటలకు ప్రాముఖ్యం ఇవ్వాలని, ఆటల్లో మంచినైపుణ్యాన్ని ప్రదర్శిస్తే క్రీడా కోటాలోనూ ఉద్యోగాలు సాధించవచ్చని సూచించారు. అనంతరం క్రీడాకారులు ఎమ్మెల్యేను పూలమాల శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ యాకోబు, వైస్ ఎంపీపీ పెద్ద వీరన్న, కేటీదొడ్డి జెడ్పీటీసీ రాజశేఖర్, ఎంపీటీసీలు జయమ్మ, పెద్ద గోపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పటేల్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సత్యారెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటన్న, నాయకులు నరేందర్, సీతారామిరెడ్డి, మధు, తూంకృష్ణారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి,పర శురాముడు తిమ్మరాజు, ప్రభాకర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

గద్వాల అర్బన్, జనవరి 11 : జిల్లాలోని సాయుధదళ పోలీస్ కార్యాలయంలో ఎస్సైగా విధులు నిర్వహించిన సురేశ్ బాబు కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. భౌతికకాయాన్ని మహబూబ్‌నగర్‌లోని ఆయన నివాసానికి తరలించగా ఎస్పీ రితిరాజ్ ఆదేశాల మేరకు సాయుధ దళ డీఎస్పీ ఇమ్మానియేల్ ఇంటికెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియల కోసం రూ.50 వేలు అందజేశారు. కార్యక్రమంలో సాయుధ దళ కార్యాలయ అధికారులు హారీఫ్, బాలచందర్‌తదితరు లుఉ న్నారు.

నేటి నుంచి పాఠశాలలకు సెలవులు

● రద్దీగా మారిన వనపర్తి బస్టాండ్ ప్రాంగణం

విద్యార్థులతో రద్దీగా మారిన వనపర్తి బస్టాండ్ ప్రాంగణం

వనపర్తి టౌన్, జనవరి 11: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పాఠశాలలకు నేటి నుంచి ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. సంక్రాంతి సంబురాలను నిర్వహించుకునేందుకు చిన్నారులు పాఠశాలల నుంచి బ్యాగులు, పెట్టెలతో తల్లిదండ్రులతో కలిసి గురువారం తరలివెళ్తున్నారు. బస్సుల్లో ప్రయాణించేందుకు విద్యార్థులు బస్టాండ్‌కు చేరుకోవడంతో బస్టాండ్ ప్రాంగణమంతా రద్దీగా మారింది. బస్సులు ఎక్కేందుకు విద్యార్థులు ఎగబడ్డారు.

దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు పూర్తి

అయిజ, జనవరి 11: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసేందుకు స్వీకరించిన ఆరు గ్యారెంటీల దరఖాస్తుల ఆన్‌లైన్ ఎంట్రీ వంద శాతం పూర్తయినట్లు మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్ తెలిపారు. మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో 8,871 దరఖాస్తులు రాగా, గురువారంతో నమోదు ప్రక్రియ పూర్తయినట్లు చెప్పారు. అలాగే తాసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో నమోదు కొనసాగుతున్నది. 28 పంచాయతీల నుంచి 15,523 దరఖాస్తులు రాగా 11,462 ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేసినట్లు ఎంపీడీవో సాయిప్రకాశ్ తెలిపారు.

అమరచింత మున్సిపాలిటీలో వందశాతం

అమరచింత, జనవరి 11 : ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను మున్సిపాలిటీలో పూర్తి చేశామని మున్సిపల్ కమిషనర్ మహ్మద్‌ఖాజా తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని పది వార్డుల నుంచి 3,565 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఐదురోజులుగా పది మంది ఆపరేటర్లతో వీటిని ఆన్‌లైన్‌లో నమోదు చేశామన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE ::AT:: GADWAL
O.S. No. 296 OF 2021
Between:
Hanumantha Rao Arya Plaintiff
And
1.The Panchayat Secretory, Paramala
2 Whom so ever it may be concern ...Defendants
To
To whom so ever it may concern
NOTICE
Whereas the above named Planitiff has filed above suit for declare that, he is owner and possessor of the Plot bearing No. 516 measuring with 30X40 feet's =133.3 Sq Yards in Sy. No:139, 140, 141, 142, 146, 147, 148/ka & 149/ka1 paiki situated Paramala village Gadwal Mandal, Jogulamba Gadwal District previously Mahabubnagar District. The said suit stands posted on 24-01-2024, if anybody got any objection or claims rights on the above said property, they may put forth the same before the above said Hon'ble court on the said dare at 10-30 A.M. by Appearance in persons or through pleader without fail. Falling which the matter will be decided material available on records
SCHEDULE OF PROPERTY
The plot No.516 and 30 x 40 feet's admeasuring: 133.3 Sq. Yard in Sy No: 139, 140, 141, 142, 146, 147, 148/ka, 149/ka1 situated at Paramala village of Gadwal Mandal, Jogulamba Gadwal Dist. Boundaries: East: 20 feet's road, West: Plot No.517, North: 20 feet's road, South: Plot No.499.
// by order of the court//
S. Sri Kanth & Mansoor Ahmed Bharath
Advocates, Gadwal

ఓబన్నఅ డుగుజాడల్లో నడుద్దాం

● కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్
● ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

వనపర్తి, జనవరి 11 : స్వాతంత్ర్య సమర యుద్ధ వీరుడు వడ్డే ఓబన్న అడుగుజాడల్లో నడుద్దామని వనపర్తి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమ శాఖాధికారి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓబన్న జయంతి వేడుకలకు కలెక్టర్, అధికారులు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నందలాల్ మాట్లాడుతూ ఉయ్యాలవాడ నర్సింహారెడ్డికి కుడి భుజంగా నిలిచి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలోఅదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, తిరుపతిరావు, సీపీవోజే వెంకటరమణ, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు భూమయ్య, జాతీయ వడ్డె సంఘం అధ్యక్షుడు ఈశ్వర్, గోపాల్, వెంకటయ్య, గోపాల్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

వడ్డె ఓబన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వనపర్తి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

కొత్తకోట మండలంలో..

కొత్తకోట, జనవరి 11 : వడ్డె ఓబన్న జయంతి సందర్భంగా కొత్తకోట పట్టణంలో గురువారం ఆయన చిత్రపటానికి జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు తిరుపతయ్య, అయ్య న్న, భరత్‌భూషణ్, నవీన్, వడ్డెర సంఘం నేతలు శ్రీను, సత్యం, వినోద్‌సాగర్, అంజన్నయాదవ్, హనుమంతు, సవారయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఆత్మకూరులో ..

ఆత్మకూరు, జనవరి 11 : పట్టణంలోని గాంధీచౌక్‌లో వడ్డె ఓబన్న జయంతి సందర్భంగా వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటుచేసి పూలమాల వేసి నివాళులర్పించారు.

కొత్తకోటలో నివాళులర్పిస్తున్నజెడ్పీవైస్‌చైర్మన్

ఓబన్న ఖ్యాతి చిరస్మరణీయం: గద్వాలక లెక్టర్ సంతోష్

గద్వాల, జనవరి 11 : స్వాంతత్ర్యం కోసం పోరాటం చేసిన వీరుల్లో వడ్డె ఓబన్న ఖ్యాతి చిరస్మరణీయమని జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓబన్న జయంత్యుత్సవాల్లో ఆయన పాల్గొని చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బహుజనులందరూ ఓబన్నను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. నల్లమల ప్రాంతంలో బ్రిటీష్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో వడ్డెరులు, బోయలు, చెంచులు, సంచార జాతులకు నాయకత్వం వహించి చరిత్రలో నిలిచిపోయారని గుర్తు చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసులు, జెడ్పీ సీఈవో కాంతమ్మ, అధికారులు శ్వేతాప్రియదర్శిని, రమేశ్‌బాబు, వీరభద్రప్ప, ముసాయి దాబేగం, మాజీ జెడ్పీచైర్మన్ భాస్కర్, నాయకులు వెంకట్రామిరెడ్డి, నాగశంకర్, మధుసూదన్‌బాబు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న గద్వాల కలెక్టర్ సంతోష్

చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

విద్యార్థులు విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలంటే వారికి మెనూ ప్రకారం సరైన భోజనం ఉంటేనే సాధ్యమవుతుందని, ఆ దిశగా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని బీసీ, ఎస్సీ సంక్షేమ వసతి గృహాలను అదనపు కలెక్టర్లు శ్రీనివాసులు, అపూర్వచౌహాన్‌తో కలిసి కలెక్టర్ తనిఖీ చేశారు. వసతి గృహాల్లోని వంట గదులు, భోజనశాల, డార్మెంటరీలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం వసతి గృహ రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని, వారికి పాలు, గుడ్లు, అరటి పండ్లు క్రమం తప్పకుండా ఇవ్వాలని వార్డెన్‌ను ఆదేశించారు. అనంతరం చింతలపేటలోని బాలుర ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. 8,9,10వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థులు యూనిఫామ్ ఎందుకు వేసుకరావడం లేదని అక్కడి హెచ్ఎంను ప్రశ్నించారు. విద్యార్థులు పాఠశాలకు వచ్చే సమయంలో డ్రస్, బ్యాడ్జీ, హాజరు శాతం తప్పకుండా ఉండాలని సూచించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పదో తరగతిలో 10/10 మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. కలెక్టర్ వెంట విద్యాశాఖ అధికారులు ఇందిరతో పాటు వసతి గృహ నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

అక్రమ నిర్మాణమని దుకాణాల సముదాయం కూల్చివేత

● సర్పంచ్, మాజీ సర్పంచ్ మధ్య వాగ్వాదం ● సమయం ఇవ్వాలని కోరినా తిరస్కరించిన సర్పంచ్ ● గట్టులో తీవ్ర ఉద్రిక్తత

గట్టు, జనవరి 11 : అక్రమ నిర్మాణమంటూ గట్టులో మాజీ సర్పంచ్ పావని బస్టాండ్ సమీపంలో నిర్మిస్తున్న దుకాణాల సముదాయాన్ని గ్రామ పంచాయతీ గురువారం కూల్చివేసింది. ఎస్సైలు నందికర్, వెంకటేశ్, కల్యాణ్‌రావుల ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు మధ్య దుకాణాల సముదాయాన్ని కూల్చివేశారు. కూల్చివేత పనులు జరుగుతున్న సమయంలో మాజీ సర్పంచ్ పావని, మాజీ ఎంపీటీసీ కృష్ణ దంపతులు స్థానిక సర్పంచ్ ఉప్పరి ధనలక్ష్మితో వాదనకు దిగారు. కూల్చివేతను ఆపి తమకు రెండు రోజుల గడువు ఇవ్వాలని కోరినా సర్పంచ్ పట్టించుకోలేదు. గ్రామ కంఠం స్థలంలో అక్రమ నిర్మాణాన్ని చేపట్టడం ఎంతవరకు సమంజసమని, నిర్మాణాన్ని ఆపాలని నోటీసులు జారీ చేసినా ఎందుకు స్పందించలేదని సర్పంచ్ వారిని ప్రశ్నించారు. చట్టం ప్రకారం కూల్చివేత పనులు జరుగుతున్నాయని ఆమె తేల్చిచెప్పారు. సగం వరకు కూల్చివేత పనులు చేపట్టిన తర్వాత పనులను ఆపివేశారు. ఇదిలా ఉండగా దుకాణాల సముదాయాన్ని కూల్చివేస్తున్న క్రమంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటుచేసి ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరుగకుండా చర్యలు చేపట్టారు.

సర్పంచ్‌తో వాగ్వాదం చేస్తున్న మాజీ ఎంపీటీసీ కృష్ణ

నగదు, ఆభరణాలు చోరీ

పాన్‌గల్, జనవరి 11 : తాగిన మత్తులో ఇల్లు తాళం పగులగొట్టి ఇంట్లో నగదు, ఆభరణాలు చోరీ చేసిన ఘటన బుధవారం రాత్రి చోటు చేసుకున్నది. ఎస్సై కథనం ప్రకారం.. మండలంలోని బండపల్లికి చెందిన కావలి రమేశ్ వృత్తి రీత్యా డ్రైవర్. ఇటీవల దొంగతనం కేసులో రమేశ్ జైలుకు వెళ్లి వచ్చాడు. రాత్రి అందరూ నిద్రపోయాక కావలి నర్సింహ ఇంటి తాళం పగులగొట్టి బీరువాలో ఉన్న రూ.16వేల నగదు, 32 తులాల వెండి, అరతులం బంగారం ఎత్తుకెళ్లాడని ఎస్సై వేణు తెలిపారు. యజమాని ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టగా రమేశ్ దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నట్లు ఎస్సై తెలిపారు.

ఉపాధ్యాయులకు సన్మానం

గద్వాల టౌన్, జనవరి 11 : ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల తెలుగు, హిందీ ఉపాధ్యాయులు భాను ప్రకాశ్, యాస్మిన్‌బీ ఉస్మానియా, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీల నుంచి డాక్టరేట్ పొందారు. దీంతో గురువారం జిల్లాకేంద్రంలోని బాలుర పాఠశాలలో తోటి ఉపాధ్యాయులు వారిని సన్మానించారు.

ఆర్ఎంపీ, పీఎంపీలు ప్రథమ చికిత్స అందించాలి

● డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్

వనపర్తి, జనవరి 11 : జిల్లాలో గ్రామాలు, పట్టణ కేంద్రాల్లో పనిచేస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలు రోగులకు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే అందించాలని డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్ సూచించారు. జిల్లా కేంద్రంలోని ఎంబీ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి జయచంద్రమోహన్ ఆధ్వర్యంలో ఆర్ఎంపీ, పీఎంపీలతో ప్రథమ చికిత్స సేవలపై గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ఆర్ఎంపీ, పీఎంపీలు డెలివరీ, స్కానింగ్ సెంటర్లకు, ల్యాబ్ టెస్టులకు రెఫర్ చేయరాదని హెచ్చరించారు. లెటర్ ప్యాడ్‌లపై మెడిసిన్ రాయరాదని, మెడికల్ దుకాణం, ప్రథమ చికిత్స కేంద్రాలు ఒకే ఆవరణలో ఉండరాదని, సీరియస్ కేసులు ప్రభుత్వ దవాఖానకు రెఫర్ చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాసులు, మాస్‌మీడియా అధికారి చంద్రయ్య, మధు హెల్త్ ఎడ్యుకేటర్, ఆర్ఎంపీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్, కార్యదర్శి చిన్నడేనియల్, పట్టణ అధ్యక్షుడు ప్రసాద్, కోశాధికారి విద్యాసాగర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపైదా డి

ధరూరు, జనవరి 11 : పేకాట స్థావరంపై దాడిచేసి భారీ మొత్తంలో నగదు, బైక్‌లు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వారి కథనం ప్రకారం మండలంలోని జాంపల్లి శివారులోని గుట్ట వెనకాల పేకాట ఆడుతున్న సమాచారం మేరకు డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సీఐ శ్రీనివాస్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ సిబ్బందితో కలిసి గురువారం దాడి చేసి 18మంది నిందితులు పట్టుకున్నట్లు తెలిపారు. నిందితుల నుంచి 19మొబైల్స్, 17 బైక్‌లు, కారు, రూ.4.80లక్షలు నగదును స్వాధీనం చేసుకుని సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అధికారులతోపాటు, ఎస్సై శివానందన్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

● కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ఖిల్లాఘణపురం, జనవరి 11: అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధికి పాటుపడాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ దవాఖాన, తాసీల్దార్ కార్యాలయాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. ముందుగా పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అనంతరం ప్రభుత్వ దవాఖానకు వెళ్లి దవాఖాన ఆవరణ, గదులను పరిశీలించి మాట్లాడారు. అదేవిధంగా తాసీల్దార్ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో తాసీల్దార్ పాండునాయక్, ఎంపీడీవో విజయ్ కుమార్, డీటీ పరమేశ్, ఆర్ఐ గణేశ్, కురుమూర్తి, ఎంఈవో ఉషారాణి, డాక్టర్ ప్రవీణ్, వివిధ శాఖల అధికారులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పథకాన్ని అమలు చేయాలి

● అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వార్

వనపర్తి, జనవరి 11 : బేటీ బచావో.. బేటీ పడావో పథకాన్ని జిల్లాలో పూర్తిస్థాయిలో అమలు పర్చేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆడపిల్లకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఆయన శాలువాతో సన్మానించి, పండ్లను అందజేశారు. కార్యక్రమంలో సీడీపీవో కృష్ణచైతన్య, లక్ష్మమ్మ, భారతి, డిస్ట్రిక్ మిషన్ కో ఆర్డినేటర్ భాస్కర్, సూపర్‌వైజర్ జ్యోతి, జిల్లా దవాఖాన సూపరింటెండెంట్ నరేంద్రకుమార్, డాక్టర్లు రవిశంకర్, అనుకుమారి, శ్రీవాణి, సుమ, ప్రమీల పాల్గొన్నారు.

దరఖాస్తులను భద్రపర్చుకోవాలి

● అదనపు కలెక్టర్ శ్రీధర్

అమరచింత, జనవరి 11 : ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసిన తర్వాత ప్రభుత్వ కార్యాలయాల్లో భద్రంగా ఉంచుకోవాలని అదనపు కలెక్టర్ శ్రీధర్ సూచించారు. గురువారం ఆయన మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మతో కలిసి మున్సిపాలిటీ, తాసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో చేపడుతున్న డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివరాలను నమోదు చేసే సమయంలో అనుమానాలు వస్తే అధికారులను సంప్రదించాలని, సూచించారు. అనంతరం అదనపు కలెక్టర్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహ్మద్‌ఖాజా, అధికారి కృష్ణయ్య, వార్డు ఆఫీసర్లు ఉన్నారు.

ఫ్లెక్సీల ఏర్పాటును నియంత్రించాలి

వనపర్తి, జనవరి 11 : కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఫ్లెక్సీల ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతితోపాటు నిర్ణీత సమయం కేటాయిస్తుండేదని, కానీ ప్రస్తుత ప్రభుత్వం హయాంలో రోడ్ల వెంట ఎక్కడ పడితే అక్కడ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులకు గురువుతున్నారని వనపర్తి పట్టణ బీఆర్ఎస్ తరపున మున్సిపల్ కమిషనర్ విక్రమ సింహారెడ్డికి గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. వెంటనే ఫ్లెక్సీల ఏర్పాటుకు మున్సిపల్ అనుమతి, సమయపాలన అంశాలను పునరుద్ధరించాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, పరంజ్యోతి, మీడియా కన్వీనర్ అశోక్, యూత్ అధ్యక్షుడు గిరి, నాయకులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

గద్వాల రూరల్, జనవరి11 : గత నెల 30, 31న మహబూబాబాద్ జిల్లా తొర్రూర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్, సీనియర్ షూటింగ్ బాల్ పోటీల్లో జిల్లా నుంచి పాల్గొన్న క్రీడాకారులు ప్రతిభను ప్రదర్శించి సౌత్ జోన్ జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసులు, జనరల్ సెక్రటరీ ఐలయ్య తెలిపారు. సీనియర్ షూటింగ్ బాల్ పురుషుల విభాగంలో మంజునాథ్,రాజావర్ధన్, మహిళా విభాగంలో హరిత అదేవిధంగా జూనియర్ విభాగంలో అదిల్, బాలికల విభాగంలో ఫాజియా, రాధిక ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 12నుంచి 14వరకు ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో జరిగే జాతీయ స్థాయిలో పోటీల్లో తెలంగాణ తరపున పోటీలో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్‌వో జిల్లా అధ్యక్షుడు ఆనంద్, కృష్ణయ్య, జితేందర్, బీసన్న, హైమావతి, ప్రవంతి, హుస్సేన్, పరశురాముడు, నంద కిశోర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

స్వామి వివేకానంద జయంతి
శ్రీ అయ్యప్ప స్వాచురల్ ఆయిల్ కట్టె గానుగ నూనెలు
SBI పద్మావతి కాలనీ బ్రాంచ్ ఎదురుగా, మహబూబ్‌నగర్. సెల్ : 9700618560
మా వద్ద పల్లినూనె, కొబ్బరి నూనె (బురిడీ) నువ్వుల నూనె, సన్‌ఫ్లవర్ కుసుమ నూనె, ఆముదం నూనెలు లభించును

PLOT FOR SALE
★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT- 320376

LOST
★I, Mr. P.HANUMANTH RAO have Lost Original Sale Deed No. 16593/2003 of Plot No. 362 at Kranthi Colony, Chengicherla Village, Medipally Mandal, Medchal-Malkajgiri Dist. at Balanagar on 30-12-2023. No questions will be asked, kindly handover the same. Finders will be suitably rewarded... P.Hanumanth Rao, Flat No. 803, Ratnadeep Residency, New Nallakunta, Hyderabad. Cell:9391033766.
NT-319462

EMI PLOTS
★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314492

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ఉత్సాహంగా సంక్రాంతిస ంబురాలు

వనపర్తి టౌన్, జనవరి 11: జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని వల్లభ్‌నగర్ ప్రాథమిక పాఠశాల, తెలుగువాడ పాఠశాల, రేడియంట్, అనూస్ పాఠశాలల్లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. పెద్దఎత్తున చిన్నారులు రంగురంగుల దుస్తులు ధరించి పాఠశాలల ఎదుట ముగ్గులు వేశారు. మరికొన్ని పాఠశాలల్లో చిన్నారులతో గాలిపటాలను తయారు చేయించి ఎగురవేయించారు. విజేతలైన వారికి బహుమతుల ప్రదానం చేశారు. బాలుర ఉన్నత పాఠశాలలో చిత్రలేఖనం పోటీలు, గాలిపటాల తయారీ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎంలు తారాభాయి, మహిపాల్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

కొత్తకోట, జనవరి 11 : ఎంపీడీవో కార్యాలయం వద్ద మహిళలకు మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు గురువారం జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంతమౌనిక బహుమతుల ప్రదానం చేశారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, తాసీల్దార్ బాల్‌రెడ్డి, ఏపీఎం రాజశేఖర్‌రెడ్డి, అయ్యన్న, భీంరెడ్డి, శేఖర్‌గౌడ్, గోవిందునాయుడు తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకత వెలికితీతకే ముగ్గుల పోటీలు

అయిజ, జనవరి 11: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలనే సంలక్పంతో ముగ్గుల పోటీలను నిర్వహించినట్లు ఇన్‌చార్జి హెచ్ఎం రామానాయుడు పేర్కొన్నారు. గురువారం మండలంలోని మేడికొండ జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థినులకు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినులు పావని, కల్యాణి, దీప్తికి నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రూతు, నర్సింహులు, హుస్సేన్, వరలక్ష్మి, పీఈటీ మల్లేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

వడ్డేపల్లి మండలంలో..

వడ్డేపల్లి, జనవరి 11: శాంతినగర్‌లోని శివశివానీ పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విద్యార్థినులకు యాజమాన్యం ఈశ్వరి ఆధ్వర్యంలో గురువారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు ప్రదానం చేశారు.

పదో పటాలంలో..

ఎర్రవల్లి చౌరస్తా, జనవరి 11: ఎర